కేటీఆర్ పీఠాలు కదులుతున్నాయ్

• ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్లటౌన్: అవినీతికి ఆజ్యం పోసి జిల్లాను పదేళ్లగా అన్ని విధాలా దోచుకున్న బీఆర్ఎస్ నేతలతో పాటు..సిరిసిల్లలో కేటీఆర్ పీఠాలు కూడా కదులుతున్నాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వస్త్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు పెద్దసంఖ్యలో పార్టీలో చేరగా ఆహ్వానించి మాట్లాడారు. కేటీఆర్ అధికారం పోయిన ఫ్రస్టేషన్లో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. సిరిసిల్ల నేతన్నలకు గత ప్రభుత్వం పెట్టిన రూ.270 కోట్ల బకాయిలను సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ చెల్లించడం జరిగిందన్నారు. గతంలో నేతన్నలు రెండు రాష్ట్రాలు దాటి వెళ్లి నూలు తీసుకురావాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆకష్టాలు తీరేలా రూ.50 కోట్లతో వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. తమ పార్టీ కార్యకర్తలను కాపాడుకునేందుకు ప్రభుత్వంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమని, ఇటీవల కలెక్టర్‌పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఐఏఎస్‌ల సంఘం స్పందిస్తే వాటికి కేటీఆర్ ఇప్పటివరకు సమాధానం చెప్పలేదన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, ఏఎంసీ చైర్మన్ వెల్మల స్వరూపారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, టీపీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, జిల్లా అధ్యక్షురాలు వనిత, ఆడెపు చంద్రకళ, నాయకులు పాల్గొన్నారు.

ఆర్వీఎం తరహాలో ఆర్డర్లు ఇవ్వాలి

రాష్ట్ర ప్రభుత్వం వస్త్ర పరిశ్రమకు ఇవ్వబోయే వస్త్రోత్పత్తి ఆర్డర్లకు గతంలో ఆర్వీఎం గుడ్డ ఉత్పత్తికి ఇచ్చిన తరహాలో అందించాలని పవర్‌లూమ్స్ కుటీర పరిశ్రమల యజమానులు కోరారు. సిరిసిలకు వచ్చిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించి మాట్లాడారు. సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమలో యజమానులను 3 అంచెల వ్యవస్థ రూపుమాపి మూడు కేటగిరీలుగా విభజించి, మొదటి కేటగిరీలో 20 సాంచాల లోపు, రెండో కేటగిరీ 20 నుంచి 40, మూడో కేటగిరీలో 40 పైన సాంచాలు గల కుటీర పరిశ్రమల యజమానులుగా విభజించాలన్నారు. మొదటి కేటగిరీ వారికి గతం టెక్స్‌టైల్ పార్కులో ఆర్వీఎంకు ఇచ్చిన విధంగా ప్రభుత్వానికి సంబంధించిన వస్త్రం ఆర్డర్లలో నేరుగా భీములు, వెఫ్ట్ కోములు అందించాలని కోరారు. కుటీర పవరాలూమ్ ఉత్పత్తిదారులు సంక్షేమ సంఘం కన్వీనర్ గౌడ వాసు, కోకన్వీనర్ కొండ ప్రతాప్, ప్రకాష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అయ్యప్ప పడిపూజ



సిరిసిల్లటౌన్: కౌన్సిలర్ కల్లూరి రాజు వ్యవసాయ క్షేత్రంలో శనివారం అయ్యప్ప పడిపూజ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. వందలాది సంఖ్యలో అయ్యప్ప స్వాముల శరణుఘోషతో మార్మోగించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, ప్రధాన కార్యదర్శి రవి, కౌన్సిలర్లు అన్నారం శ్రీనివాస్, బొద్దుల లత, నాయకులు పాల్గొన్నారు.

దరఖాసుల ఆహ్వానం

సిరిసిల్లకల్చరల్: మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విదేశాల్లో విద్యాభ్యాసం చేసే మైనారిటీ విద్యార్థులకు సీఎం ఓవర్సీస్ స్కాలర్ షిప్ పథకం కింద రూ.20లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లు జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో 60 శాతం మార్కులుండి విదేశాల్లో పీజీ, పీహెచ్‌డీ ప్రవేశాలు పొందిన అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు రెండు విడతల్లో రూ.20లక్షలు చెల్లిస్తామన్నారు. రూ.60వేలు విమాన ప్రయాణ ఖర్చులు కూడా అందజేస్తామన్నారు. ఆసక్తి గల వారు ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో డిసెంబర్ 31 లోపు పంపించాలన్నారు. మరిన్ని వివరాలకు 9949910328నంబర్‌లో సంప్రదించాలన్నారు.

నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి

బోయినపల్లి: మిడ్‌మానేరు నిర్వాసితులకు ప్రభుత్వం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సీపీఎం మండల కమిటీ కన్వీనర్ గురజాల శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిర్వాసితులను అన్నివిధాలా ఆదుకుంటామని హామీలు ఇచ్చిందన్నారు. నిర్వాసితుల ఇళ్ల నిర్మాణాలకు రూ.5.04 లక్షలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఆయనవెంట నిర్వాసితులు సింగిరెడ్డి శంకర్, మల్లయ్య, రవి, రాములు, అనుముల రవి తదితరులున్నారు.

24 మందికి కు.ని. ఆపరేషన్

వేములవాడఅర్బన్: వేములవాడ ఏరియా ఆసుపత్రిలో శనివారం 24 మంది పురుషులకు వేసెక్టమీ ఆపరేషన్లు చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, రవీందర్, రమేశ్, దివ్యశ్రీ, రేఖ, అనిత పాల్గొన్నారు.

వసతి గృహం తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో రాజిరెడ్డి

ముస్తాబాద్: పోతుగల్ ఎస్సీ సంక్షేమ వసతిగృహాన్ని మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకొని హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని అడిడి తెలుసుకున్నారు. ఇక్కడ వసతి గృహ సంక్షేమాధికారి కరుణాకర్, తదితరులున్నారు.

నియామకం



దానె తిరుపతి

వేములవాడరూరల్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం వేములవాడ రూరల్ మండలం అధ్యక్షుడిగా అచ్చన్నపల్లి గ్రామానికి చెందిన దానె తిరుపతిని నియమించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల పరశురాములు నియామకపత్రాన్ని శనివారం ఆయనకు అందజేశారు. తిరుపతి మాట్లాడుతూ బీసీ ఐక్యత, సంక్షేమం కోసం పాటుపడుతానన్నారు. గ్రామస్తులు దేవరాజు, బుగ్గయ్య, వేణు సన్మానించారు.

ప్రమాదాల నివారణకు జీబ్రాలైన్స్



ఎల్లారెడ్డిపేట: మండలవ్యాప్తంగా 11 డేంజర్ స్పాట్‌లను గుర్తించారు. పోలీసులు ప్రజలు, వ్యాపారుల సహకారంతో ఆర్అండ్‌బీ అధికారుల ఆధ్వర్యంలో జీబ్రాలైన్స్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కోచోట ఆరు లేయర్లతో లైన్స్ వేయడానికి రూ. 60వేల ఖర్చవుతోంది. మండలంలో రూ.6.60 లక్షల ఖర్చుతో జీబ్రాలైన్లు వేస్తున్నారు. ఎల్లారెడ్డిపేట నుంచి రాచర్లగొల్లపల్లి, వెంకటాపూర్ నుంచి ఎల్లారెడ్డిపేట వరకు సిరిసిల్ల– కామారెడ్డి ప్రధాన రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో ముందుగా ఈ మార్గంలో లైన్లు వేస్తున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



కోనరావుపేట: పాఠశాల బంద్ చేయిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వేములవాడఅర్బన్: పట్టణంలోని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు సామల్ల సాయిభరత్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ కావడంతో విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కడారి శివ, అకాశ్, శ్రావణ్, అక్షయ్, మనీష్, రాజు, మహేశ్ తదితరులు ఉన్నారు.

కోనరావుపేట: మండలంలో పాఠశాలల బంద్ విజయవంతమైంది. ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ జశ్వంత్ మాట్లాడుతూ ఏడాదిగా రాష్ట్రంలో 50 మంది విద్యార్థులు మృతిచెందారన్నారు. ఆయన వెంట కో కన్వీనర్ మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

గంభీరావుపేట: ప్రభుత్వం, అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు పెరిగాయని, నియంత్రించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ మండలంలో విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కల్యాణ్, కిరణ్, అరుణ్ ఆధ్వర్యంలో స్కూళ్లను బంద్ చేసి విద్యార్థులను ఇంటికి పంపించారు.

ఇల్లంతకుంట: మండలంలో ప్రభుత్వ పాఠశాలలను ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులు బంద్ చేయించారు.కార్యక్రమంలో మండల బాధ్యులు బండారి చందు, సన్నీ, అభి, సునీల్, తదితరులు పాల్గొన్నారు

వీర్నపల్లి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిన బంద్‌ను వీర్నపల్లి మండలంలో విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కిరణ్,సాయి, వినోద్, రవి తేజ ఉన్నారు.

సబ్‌స్టేషన్ మంజూరుపై సంబరాలు



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలం నూకలమర్రిలో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను రూ.2 కోట్ల33 లక్షలతో మంజూరు చేయడంపై గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఇక్కడ మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ రాజు, మాజీ ఎంపీపీ వెంకటేశ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శంకరవ్వ రాములు, గ్రామశాఖ అధ్యక్షుడు పాలకుర్తి పరశురాం, ఓబీసీ సెల్ అధ్యక్షుడు వంగపెల్లి మల్లేశం, మల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

సన్మానం

ముస్తాబాద్: సిద్దిపేట జిల్లా ఐఎంఏ అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ భూక్య చందర్‌నాయక్‌ను మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్ శనివారం సన్మానించారు. మాజీ సర్పంచ్ వొరగంటి తిరుపతి ఉన్నారు.

ఇసుక క్వారీ ఏర్పాటు చేయొద్దని వినతి



వినతిపత్రం ఇస్తున్న మండెపల్లి గ్రామస్తులు

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లి గ్రామ శివారు మానేరువాగులో ఇసుక క్వారీ ఏర్పాటు కోసం చేస్తున్న ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాల మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఇసుక క్వారీ ఏర్పాటుతో గ్రామంలో రోడ్లు దెబ్బతింటాయని దాంతోపాటు మానేరువాగులో నీటిమట్టం తగ్గి వ్యవసాయనికి నీరందించే 40 బోర్లు అడుగంటుతాయన్నారు. మండెపల్లి ప్రజలకే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో నాయకులు బుస్స లింగం, రాములు, సురేందర్, బాల్‌రెడ్డి, దానయ్య, ప్రతాపరెడ్డి, గోపాల్ రెడ్డి, ప్రభు, సుదర్శన్, కిష్టారెడ్డి, రవి, రమేశ్, ఎల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, తిరుపతి, మల్లేశం, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



ఏఎస్సై ప్రభాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల: జిల్లాలో ఏఎస్సైలుగా విధులు నిర్వహిస్తున్న ఎండీ ఇస్మాయిల్, ప్రభాకర్‌రెడ్డి (గంభీరావుపేట)లు శనివారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా డీపీవో ఆఫీస్‌లో ఎస్పీ అఖిల్ మహాజన్ వారికి జ్ఞాపికలు అందించి సత్కరించారు. పోలీస్ శాఖలో 40 ఏళ్లకుపైగా సుదీర్ఘంగా విధులు నిర్వర్తించారని ఎస్పీ గుర్తు చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సీఐ మధుకర్, ఎస్.ఐ శ్రీకాంత్, ఇస్మాయిల్, ప్రభాకర్‌రెడ్డిల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

'అమావాస్య' అన్నదానం



అన్నదానం చేస్తున్న సంఘం బాధ్యులు

సిరిసిల్ల: జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు వద్ద ఆర్యవైశ్య సంఘం ముందు శనివారం అమావాస్య అన్నదానం చేశారు. నాలుగు నెలలుగా అమావాస్య రోజు అన్నదానం చేస్తున్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 131 మంది దాతలు ముందుకు రాగా, ప్రతీ అమావాస్య రోజు వెయ్యి మందికి అన్నదానం చేస్తున్నారు. పాత బస్టాండ్, నేతన్నల చౌక్ ప్రాంతం కావడంతో ప్రయాణికులు, నేత కార్మికులు, స్థానికులు అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. సంఘం ప్రతినిధులు అల్లాడి శ్రీనివాస్, పుల్లూరి అరుణ్, యెల్లెంకి ఆనందం, శేఖరయ్య, గూడెల్లి మధు, గుండా నాగేశం, మర్యాల(లలితకళ) శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మైక్‌సెట్ వితరణ

ఇల్లంతకుంట : కందికట్కూర్‌లోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు రూ.20 వేల విలువైన మైక్ సెట్‌ను మాజీ సర్పంచ్ ముత్యం అమర్‌గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా అమర్‌గౌడ్‌ను పాఠశాల సిబ్బంది సన్మానించారు.

సంక్షిప్త వార్తలు

● **పెండింగ్ బిల్లులు చెల్లించాలి**

సిరిసిల్ల టౌన్ : ఈఏడాది మార్చి నుంచి పదవి విరమణ పొందిన వారికి పెండింగ్ బిల్స్‌ను వెంటనే చెల్లించాలని ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు కోరారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందించి మాట్లాడారు. రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగులకు పెండింగ్ బిల్స్, గ్రాచుటీ, కమిటేషన్, జీపీఎఫ్ ఫైనల్ పేమెంట్స్, ఆర్జిత సెలవుల నగదును సత్వరమే విడుదల చేయాలని కోరారు. పదవి విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ శ్రీ మల్లారపు పురుషోత్తం, రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయులు ద్యావన పెల్లి పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

● **ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా రాజు**

ఇల్లంతకుంట: మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా వెంకట్రామ్‌పల్లె గ్రామానికి చెందిన మంద రాజును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ సభ్యులు సమావేశమయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సావనపెల్లి శంకర్, ఉపాధ్యక్షుడిగా పట్నం మహేందర్, సావనపెల్లి నాంపెల్లి కాసుపాక సురేశ్, సంయుక్త కార్యదర్శులుగా మంద అజయ్, రాజమల్లయ్య మచ్చదాసు ప్రచార కార్యదర్శులుగా మహేశ్, కృష్ణకాంత్ సలహాదారులుగా మల్లయ్య, తడ్కపల్లి భూమయ్య, పసుల వెంకటిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

● **రైతు పండుగ సంబరాలు**

చందుర్తి: మండలకేంద్రంలోని రైతుఎ వేదికలో రైతుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు పండుగ ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసినా పదిమందికి మించి రైతులు సంబరాల్లో పాల్గొనలేదన్న విమర్శలున్నాయి. వ్యవసాయాధికారి దుర్గారాజు, ఐకేపీ ఏపీఎం రజిత, ఉపాధిహామీ ఏపీవో రాజయ్య, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు నాగం కుమార్, పార్టీ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్, రుద్రంగి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బొజ్జ మల్లేశం, డైరెక్టర్ నాయకుల పాల్గొన్నారు.

● **అక్రమంగా మద్యం అమ్ముతున్న ముగ్గురిపై కేసు**

తంగళ్లపల్లి: అక్రమంగా మద్యం అమ్ముతున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై రామ్‌మోహన్ తెలిపారు. సారంపల్లికి చెందిన అంబటి రాములు, నేరెళ్లకి చెందిన నర్సయ్య, ఓబులాపూర్‌కి చెందిన నందగిరి దేవయ్య గ్రామాల్లో దాబాలు, హోటళ్లు నడుపుతూ అక్రమంగా మద్యం అమ్ముతున్నారన్నారు. వారిపై కేసు నమోదు చేసి వారి నుంచి రూ.12వేల విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై పేర్కొన్నారు.

● **వారం రోజుల్లో స్తంభాలు ఉపయోగిస్తాం**

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలం లింగంపల్లిలో నిల్వ ఉంచిన స్తంభాలను వారం రోజుల్లో ఉపయోగిస్తామని సెస్ అధికారులు తెలిపారు. సాక్షి దినపత్రికలో శనివారం నిరుపయోగంగా పడి ఉన్న స్తంభాలపై కథనం రావడంతో స్పందించిన అధికారులు వివరణ ఇచ్చారు.

● **ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి**

ముస్తాబాద్: సమగ్ర శిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని మండల వనరుల కేంద్రంలో శనివారం ఉద్యోగులు ధర్నా చేపట్టారు. సమగ్ర శిక్షాభియాన్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తుమ్మ రాజేందర్ మాట్లాడుతూ తక్కువ వేతనాలతో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులర్ చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. పర్శరాములు, దేవరాజు, రాజు, తదితరులున్నారు.

● **రైతు సంక్షేమమే లక్ష్యం**

ఎల్లారెడ్డిపేట: రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఏఎంసీ పాలకవర్గం పనిచేస్తుందని చైర్‌పర్సన్ సబేరా బేగం అన్నారు. మండలంలోని రాచర్ల బొప్పాపూర్ ఏఎంసీ కార్యాలయంలో ఏఎంసీ పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు చేపట్టామన్నారు. వైస్‌చైర్మన్ గుండాటి రాంరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, డైరెక్టర్లు తిరుపతిరెడ్డి, గణపతి, లక్ష్మారెడ్డి, చిన్న లక్ష్మి, మర్రి నారాయణరెడ్డి, బాలయ్య, రవీందర్, కృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్, రాజేందర్, శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

● **టాలెంట్ టెస్టులో ప్రతిభ**

తంగళ్లపల్లి: మండలస్థాయిలో జరిగిన మ్యాథ్స్ ఫోరం టాలెంట్ టెస్ట్‌లో మండెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ప్రిన్సిపాల్ మామిల్ల విఠల్ మాట్లాడుతూ మండలస్థాయిలో ప్రథమ స్థానంలో ప్రేమ్‌చందర్, ద్వితీయ స్థానంలో ఎం.అక్షయ, తృతీయ స్థానంలో కె.ప్రణయ్ నిలిచినట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఉపాధ్యాయులు రజిత, శ్రీనివాస్, మాధవి విద్యార్థులను అభినందించారు.

● **కొయ్యకాళ్లు కాల్చొద్దు**

ముస్తాబాద్: రైతులు కొయ్యకాళ్లను కాల్చొద్దంటూ తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో బందనకల్‌లో రైతులకు అవగాహన కల్పించారు. రైతువేదికలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో టీడీఎఫ్ జాతీయ అధ్యక్షుడు మట్ట రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు వరి కొయ్యకాళ్లను కాల్చడంతో భూసారం దెబ్బతింటుందన్నారు. దీంతో దిగుబడి తగ్గి రైతులు నష్టపోతారని వివరించారు.

● **బాలికలు కరాటే నేర్చుకోవాలి**

బోయినపల్లి: బాలికల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ వారిలో ఆత్మ విశ్వాసం నింపుతోందని హెడ్‌మాస్టర్ భూక్యా తిరుపతి పేర్కొన్నారు. వెంకట్రావుపల్లి హైస్కూల్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కరాటే శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. బాలికలు కరాటే నేర్చుకోవాలన్నారు. ట్రైనర్ తిరుపతి, యువకులు ఇరువాల మహేందర్ తదితరులున్నారు.



వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో లూజ్‌వైర్లను సరిచేసేందుకు సెస్ అధికారులు పాత స్తంభం స్థానంలో కొత్త స్తంభం వేశారు. కానీ కొత్త స్తంభానికి షిఫ్ట్ చేయాల్సిన వైర్లను కొన్నేళ్లుగా మార్చకపోవడంతో పాత స్తంభంపైనే కొనసాగుతున్నది. ఈ విషయం గ్రామస్తులు అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేదు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
రాకేశ్‌రెడ్డి, సెస్ ఏఈ, వేములవాడరూరల్ సెల్: 9440814073

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

రైతు పండుగ సంబరాలు



బోయినపల్లి: కొదురుపాకలో సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న కాంగ్రెస్ నాయకులు



వీర్నపల్లి రైతు వేదికలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం వింటున్న రైతులు

ముస్తాబాద్: మండలంలోని బందనకల్ రైతు వేదికలో రైతు పండగ సంబరాలను శనివారం నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీ, రైతులకు ఉచిత విద్యుత్, రూ.500 బోనస్, రైతు సాగు పెట్టుబడులకు సాయం అందిస్తున్నట్లు తెలిపారు. సీఎం సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్‌లో వీక్షించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, ఏవో అనూష, కిషన్‌రావు, శ్రీనివాస్, రాజు, రాజిరెడ్డి, రాంరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం మారుపాకలోని రైతు వేదికలో రైతు పండుగ కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు. మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, నాంపల్లి సింగిల్‌విండో చైర్మన్ సల్మాన్‌రెడ్డి, డైరెక్టర్ చిలివేరి సత్తయ్య, రైతులు తదితరులు ఉన్నారు.

బోయినపల్లి: సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగసభ ప్రసంగాన్ని వీసీ ద్వారా మండలంలోని కొదురుపాక రైతువేదిక భవనంలో రైతులు వీక్షించారు. ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్, ఎంపీవో కే.ప్రణీత, ఏఈవోలు శ్రీదేవి, రవళి, అనూష, లక్ష్మణ్, సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, వీసీ. వినోద్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, ఏనుగుల కనుకయ్య, శంకర్, నాగుల వంశీ ప్యాక్స్ సీఈఓలు తదితరులు ఉన్నారు.

కోనరావుపేట: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తికానున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా రైతు పండుగ సంబరాలు నిర్వహించారు. నిజామాబాద్‌లోని రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులకోసం అమలు చేసిన పథకాలు, రుణమాఫీ నిధుల గురించి వివరించారు. ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్, ఏవో సందీప్, డైరెక్టర్లు నాయిని ప్రభాకర్‌రెడ్డి, అజీం, మల్లారెడ్డి, లింభయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ రమేశ్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

రుద్రంగి: మండలకేంద్రంలోని రైతు వేదికలో రైతు పండగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి హాజరై మాట్లాడారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏవో ప్రియదర్శిని, ఏఈవో జ్యోతి, రైతులు గడ్డం స్వామి, దయ్యాల శ్రీనివాస్, దాసరి గంగరాజం, ధర్మ రెడ్డి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్ల తిమ్మాపూర్‌లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రైతు పండుగ సంబరాలు నిర్వహించారు. సంఘం వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తిశర్మ మాట్లాడారు. జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి శశిధర్‌గౌడ్, సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: వీర్నపల్లి మండలకేంద్రంలోని రైతు వేదికలో రైతు పండగను మండల వ్యవసాయ అధికారి జయ, ఏఈవో ఫజిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు ,రైతులు అధికంగా పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో గంజాయి నిందితులు



పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

కోనరావుపేట: గంజాయి తరలిస్తూ, విక్రయిస్తున్న ముగ్గురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని కొలనూర్‌కు చెందిన అరుణ్‌కు కరీంనగర్‌కు చెందిన సాయికృపాకర్ జైల్లో పరిచయం అయ్యారు. గంజాయికి అలవాటు పడిన అరుణ్ కృపాకర్‌కు ఫోన్ చేసి గంజాయి తేవాలని తెలపగా శనివారం సాయంత్రం మరో యువకుడు సాయికృష్ణతో కలిసి ముగ్గురు కొలనూర్ శివారులో గంజాయిని తాగేందుకు వెళ్లగా పోలీసులు పట్టుకున్నారు. వీరి నుంచి సుమారు 54 గ్రాముల గంజాయి, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. కోనరావుపేట ఎస్సై ప్రశాంత్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.





పోలీసుల జోక్యం.. బంద్ విఫలం

ఇటీవల రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగి.. ఓ విద్యార్థి మృతిచెందిన నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ శనివారం బంద్‌కు పిలుపునిచ్చింది. ఈక్రమంలో జిల్లా కేంద్రంలోని గీతానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను బంద్ పేరుతో ఎస్ఎఫ్ఐ నాయకులు బయటకు పంపించే ప్రయత్నం చేశారు. సదరు నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి.. బంద్ లేదని విద్యార్థులను తిరిగి తరగతి గదుల్లోకి పంపించారు. పోలీసుల జోక్యంతో బంద్ విఫలమైంది. ఇదంతా ప్రేక్షకుల్లా ఉపాధ్యాయులు విద్యార్థులు చూస్తూ ఉండిపోయారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, రాజన్న సిరిసిల్ల

వాహనాల తనిఖీ

చందుర్తి: మండలంలోని మర్రిగడ్డలో ప్రొబెషనరీ ఎస్సై అనిల్ కుమార్ శనివారం రాత్రి వాహనాలు తనిఖీ చేశారు. హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలు నడిపితే జరిమానా విధిస్తామని హెచ్చరించారు.